చెడుపై నిత్యపోరాటంతోనే విజయం

- విజయదశమి పండుగ చెప్పే తాత్వికత ఇదే..
- రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ దసరా శుభాకాంక్షలు

హైదరాబాద్, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తన లోని చెడు మీద నిత్యపోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయదశమి మన కు తెలియజేస్తుందన్నారు. దసరా నాడు పాలపిట్టను దర్శించి, శమీవృక్షానికి పూజ చేసి, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం, గొప్ప భార తీయ సాంస్కృతిక ఆచారమని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల జీవి తాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థాన మున్నదని తెలిపారు. అలయ్ -బలయ్ తీసుకుని పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా ప్రజల నడుమ సామాజిక సామరస్యం ఫరిడ విల్లుతుం దని పేర్కొన్నారు. ప్రజలు తాము నిర్వ ర్తించే వృత్తులకు సంబంధించిన పరిక రాలు, వినియోగించే వాహనాలను ఆయుధ పూజ చేసి గౌరవించుకునే గొప్ప సంప్రదాయం దసరా ప్రత్యేకతగా తెలిపారు. పాలపిట్టను రాష్ట్రపక్షిగా, జమ్మిచెట్టును రాష్ట్ర వృక్షంగా గుర్తించ డంతో పాటు దసరా పండుగ విశిష్టతను చాటే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో పలు కార్యక్రమాలు చేపట్టిందని కేసీఆర్ గుర్తుచేశారు. తాము ఎంచుకున్న సమున్నత లక్ష్యాలను చేరు కుని విజయం సాధించేలా ప్రజల జీవి తాల్లో వెలుగులు నిండాలని దసరా సందర్భంగా కేసీఆర్ ప్రార్థించారు.

త్వరలో మిమ్మల్ని కశ్మీర్‌కు ఆహ్వానిస్తా

ఎక్స్‌లో కేటీఆర్‌కు ఒమర్ అబ్దుల్లా రిప్లై

హైదరాబాద్, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ) : త్వరలో మిమ్మల్ని కశ్మీ ర్‌కు ఆహ్వానిస్తామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఒమర్ అబ్దుల్లా ఎక్స్‌వేదికగా రిప్లై ఇచ్చారు. కశ్మీర్ ఎన్నికల్లో భారీ విజయం సాధిం చిన ఒమర్ అబ్దుల్లాకు కేటీఆర్ ఎక్స్‌వేది కగా శుభాకాంక్షలు తెలిపారు. అందుకు ఒమర్ అబ్దుల్లా కేటీఆర్‌కు ధన్యవాదాలు చెప్పారు. ఎన్నికల్లో గెలిచింది తాము మాత్రమే కాదని, సమస్త కశ్మీర్ ప్రజలని, అనేక ఎదురుదెబ్బలు తిన్న కశ్మీరీల జీవి తాలను బాగుచేసుకునే అవకాశం లభిం చిందన్నారు. అన్నీ అనుకూలిస్తే త్వర లోనే మిమ్మల్ని ఇక్కడికి స్వాగతిస్తానని ఒమర్ రీట్వీట్ చేశారు.

పత్తా లేని ధాన్యం కొనుగోళ్లు!

- వరి కోతలు ప్రారంభమైనా నిర్లప్తత వీడని రేవంత్ సర్కార్
- ఏర్పాట్లలో అధికారుల వైఫల్యం.. మిల్లర్ల సహాయ నిరాకరణ
- తీరుబడిగా మంత్రుల కమిటీ
- పాలసీ లేదు.. మిల్లర్లతో ఒప్పందం లేదు.. గన్నీ సంచుల్లేవు
- మొదటివారంలోనే కొనుగోళ్లు ప్రారంభమంటూ ప్రకటనలు
- ఇంకా ఒక్క కేంద్రం కూడా ఏర్పాటు చేయని ప్రభుత్వం
- చేసేదిలేక ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్న అన్నదాతలు

హైదరాబాద్, అక్టోబర్ 11(నమస్తే తెలం గాణ): రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో వరి కోతలు మొదలైనా ధాన్యం కొనుగోళ్లపై స్పష్టత కరు వైంది. అక్టోబర్ మొదటివారంలోనే ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పటివరకు రాష్ట్రంలో కనీసం ఒక్క కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటుచేయలేదు. మిల్లర్ల సహాయ నిరాకరణ, ఏర్పాట్లలో అధికారుల వైఫ ల్యంతో వానకాలం ధాన్యం కొనుగోళ్లపై ప్రభావం పడుతున్నది. రెండు నెలల ముందే సిద్ధం చేయాల్సిన కొనుగోళ్ల పాలసీని ఇప్పటికీ ఖరారు చేయకపోవడం ప్రభుత్వ, పౌరసరఫ రాల సంస్థ నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలుస్తున్నది. ఇది ఎటు దారితీస్తుందోననే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతున్నది. మిల్లర్లు, ప్రభుత్వం పంతా నికి పోతుండటంతో రైతుల పరిస్థితి ఇబ్బందిగా మారింది. ఈ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఏడు వేలకుపైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు 91 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. గత వానకా లంలో 47 లక్షల టన్నులు, యాసంగిలో 48 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకే ఆపసోపాలు పడిన ప్రభుత్వం ఇప్పుడు 91 లక్షల టన్నులు ఏ విధంగా కొనుగోలు చేస్తుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

మిల్లర్ల సహాయ నిరాకరణ

సన్న ధాన్యం అంశంపై ప్రభుత్వానికి, మిల్ల ర్లకు మధ్య పేచీ నడుస్తున్నది. సన్న ధాన్యానికి 67% బియ్యం ఇవ్వలేమని మిల్లర్లు చెప్తుంటే, ఇచ్చి తీరాల్సిందేనని ప్రభుత్వం పట్టుబడుతు న్నది. ఈ అంశంపై స్పష్టత ఇచ్చే వరకు తాము కొనుగోళ్ల ప్రక్రియలో పాల్గొనేది లేదని, ధాన్యం దించుకొనేది లేదంటూ మిల్లర్లు సహాయ నిరా కరణకు దిగారు. దీంతోపాటు మిల్లింగ్ చార్జీల పెంపు, కస్టోడియన్ చార్జీల పెంపుతోపాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆయా సమస్యలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు మిల్లర్లు వినతిపత్రాలు ఇచ్చారు. ఆయా సమస్యలపై ఇన్నాళ్లు కాలయాపన చేసిన ప్రభుత్వం, తీరా కోతలు మొదలైన తరు వాత ఈ నెల 5వ తేదీన నాలుగు మంత్రుల సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది. నాలుగు ప్రధాన సమస్యలను గుర్తించిన మంత్రుల కమిటీ.. మిల్లర్లతో చర్చలు జరిపినప్పటికీ అడుగు మందుకు పడలేదు. అసలు సమస్యల గురించి చర్చించకుండా, ఎలాంటి స్పష్టత ఇవ్వ కుండా మంత్రులు సమావేశాన్ని ముగించారు. దీంతో మిల్లర్లతో పంచాయితీ ఎటూ తేలలేదు. అక్టోబర్ మొదటి వారంలోనే కొనుగోళ్లు ప్రారం భిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు అందుకు తగిన ఏర్పాట్లు చేయకుండా, తీరుబ డిగా అదే మొదటి వారంలో మంత్రుల కమిటీ వేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఆ కమిటీ సమస్యలపై చర్చించేదే ప్పుడు, వాటిని పరిష్కరించేదెప్పుడు, ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించేదెప్పుడు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

పాలసీ లేదు.. గన్ని సంచులూ లేవు

మిల్లర్ల సమస్యకు తోడు పౌరసరఫరాల సంస్థ అధికారుల నిర్లక్ష్యం, వైఫల్యం రైతులకు శాపంగా మారింది. ధాన్యం కొనుగోళ్లకు ఇప్పటి వరకు కనీస ఏర్పాట్లు చేయకపోవడంపై విమర్శ లొస్తున్నాయి. అసలు ధాన్యం కొనుగోళ్ల పాల సీని ఖరారు చేయకుండానే ఏవిధంగా ధాన్యం కొనుగోలు చేస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ధాన్యం కొనుగోలుకు అవసరమైన గన్నీ సంచు లను కూడా అధికారులు అందుబాటులో ఉంచ లేదు. సుమారు ఏడు కోట్ల పాత గన్నీ సంచుల కొనుగోలు కోసం ఈ నెల 5న నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ విధంగా మొదటి వారంలోనే కొను గోళ్లు ప్రారంభిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆలోపే పాలసీని, గన్నీ సంచులను సిద్ధం చేయ కపోవడం, మిల్లర్ల సమస్యలను పరిష్కరించక పోవడం వరి కోతలు మొదలుపెట్టిన రైతులకు శాపంగా మారుతున్నది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం, కొనుగోళ్లపై స్పష్టత లేకపోవడంతో కొందరు రైతులు తప్పని సరి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యాన్ని విక్రయిస్తున్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో అధికారులు

ధాన్యం దించుకునేందుకు మిల్లర్లు నిరాకరిస్తుండటంతో పౌరసరఫరాల సంస్థ ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించింది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు ప్రత్యేకంగా గోదాములను అద్దెకు తీసుకోవాలని నిర్ణయించింది. మిల్ల ర్లతో సంబంధం లేకుండా ధాన్యాన్ని ఈ గోదాముల్లో నిల్వ చేయాలని భావిస్తున్నది. దీనివల్ల ధాన్యం దించుకోవడం, ఎత్తడం, నిల్వ చేయడం, పర్యవేక్షించడం వంటి అనేక సవాళ్లు ఎదురవుతాయని పలువురు అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేప థ్యంలో ఏం చేయాలనేదానిపై అధికారులు తర్జనభర్జన పడుతున్నారు.

మద్యం లేబుళ్లపై 100 కోట్ల అవినీతి!

- హోలోగ్రామ్ 2డీ బార్‌కోడ్ లేబుల్స్‌పై అక్రమాల మరకలు
- రెండేండ్ల క్రితమే బిడ్డింగ్ టెండర్లకు నోటిఫికేషన్
- ఇప్పటికీ బిడ్డర్లను ఖరారు చేయని రాష్ట్ర ప్రభుత్వం
- ఏకపక్షంగా ఒక కంపెనీకి అనుమతులు మంజూరు

హైదరాబాద్, అక్టోబర్ 11(నమస్తే తెలంగాణ): ఎక్సైజ్ శాఖలో మరో కుంభకోణం వెలుగుచూస్తు న్నది. ఇటీవల సోం డిస్టిలరీ మద్యాన్ని అనుమతించి అభాసుపాలైన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా మరో అతి నీతికి పాల్పడిందనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. అక్రమ మద్యం కట్టడి కోసం తీసుకొచ్చిన హై సెక్యూ రిటీ హోలోగ్రామ్ 2డీ బార్‌కోడ్ లేబుల్స్ ప్రింటింగ్‌ను ఏకపక్షంగా గడువు తీరిన కంపెనీకే కట్టబెట్టడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏటా రూ.100 కోట్ల టర్నోవర్ ఉండే లేబుల్స్ ప్రింటింగ్‌ను గుట్టుచ ప్పుడు కాకుండా ఒక కంపెనీకి అప్పగించడం వెనుక పెద్దల స్థాయిలో కుదిరిన అక్రమ ఒప్పందం ఉన్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ మద్యం, నకిలీ మద్యం కట్టడి కోసం మద్యం బాటిళ్లపై హై సెక్యూరిటీ హోలోగ్రామ్ 2డీ బార్‌కోడ్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్నది. హెడానిక్ పాత్ ఫైండర్ సిస్టమ్(హెచ్‌పీఎఫ్ఎస్) అనే సాఫ్ట్‌వేర్ ద్వారా డిస్టిలరీ నుంచి మొదలుకుని మద్యం డిపోలు, వైన్‌షాపుల వరకు అనుసంధానం చేసింది. మద్యం బాటిల్‌ను స్కాన్ చేయగానే సదరు మద్యం తయారైన డిస్టిలరీ, అక్కడి నుంచి వెళ్లిన డిపో, వైన్స్ వివరాలతోపాటు అది ఏ రకం బ్రాండ్? దాని రేటెంత? తదితర సమా చారం మొత్తం వస్తుంది. దీంతో మద్యం సీసా మీద ఉన్న ఎమ్మార్పీ కంటే దుకాణాల్లో ఎక్కువ ధరకు అమ్మే అవకాశం ఉండదు. వ్యాపారులు అక్రమాలకు పాల్పడుతూ నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్(ఎన్‌డీపీ ఎల్), నకిలీ మద్యం లాంటివి తెస్తే వెంటనే దొరికిపో తాయి. 90 ఎంఎల్ నిబ్ నుంచి ఫుల్ బాటిల్ వరకు కలుపుకొని రాష్ట్రంలో నెలకు దాదాపు 20 కోట్ల సీసాల మద్యం అమ్ముడవుతున్నది. ఆయా బాటిళ్ల మూతల మీద హోలోగ్రామ్ 2డీ బార్‌కోడ్ లేబుల్‌ను అతికిస్తారు. ఈ లేబుల్స్ ప్రింటింగ్, సరఫరా, మెయింటెనెన్స్ కోసం అప్పటి ప్రభుత్వం టెండర్లు పిలిచి, ఒక కంపెనీకి బాధ్యతలు అప్పగించింది. సదరు కంపెనీ మరో సాఫ్ట్‌వేర్ కంపెనీతో కలిసి కన్సా ర్టియంగా ఏర్పడి లేబుల్స్ ఉత్పత్తి, సరఫరా చేశాయి. దాని కాంట్రాక్టు గడువు ముగియడంతో, సరికొత్త టెక్నాలజీతో ముందుకొచ్చే ఔత్సాహిక సంస్థలకు అవకాశం కల్పిస్తూ టెండర్ నోటిఫికేషన్ జారీచేయా లని గత కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది. పాత పద్ధ తిలో ఎక్సైజ్ శాఖ ద్వారానే కొనసాగిన టెండర్ల ప్రక్రి యను మరింత కట్టుదిట్టంగా నిర్వహించే బాధ్యతను తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ (టీఎస్‌టీఎస్)కు అప్పగింది. దీంతో టీఎస్‌టీఎస్ 2022 నవంబర్ 21న నోటిఫికేషన్ జారీ చేసింది. దాదాపు 15 కంపె నీలు బిడ్డింగ్‌లో పాల్గొనడానికి ఆసక్తి చూపాయి.

పాత కంపెనీకే అనుమతుల వెనుక మతలబు?

కాంగ్రెస్ ప్రభుత్వం బిడ్డింగ్ ప్రక్రియను నిలిపివే సింది. పాత నోటిఫికేషన్‌ను రద్దు చేయకుండా లేదా కొనసాగించకుండా కోల్డ్‌స్టోరేజీలో పెట్టింది. పాత కంపెనీకే మళ్లీ లేబుల్స్ ప్రింటింగ్‌ను అనుమ తించింది. పాత పద్ధతిలోనే సదరు కంపెనీకి బిల్లులు చెల్లిస్తున్నది. కంపె నీకి పాత ఒప్పందం ప్రకారం టీఎస్ బీసీఎల్ బిల్లు చెల్లించడంలోనే భారీ మోసం ఉన్నదని తెలంగాణ బేవరేజస్ కార్పొరేషన్ అధికారులు చెప్తున్నారు. నిజానికి హెడానిక్ పాత్ ఫైండర్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్‌ను దేశంలోనే తొలుత అమలు చేసిందే తెలంగాణ ప్రభుత్వం. అప్పట్లో ఇంకా ఇటువంటి టెక్నాలజీ అందుబా టులో లేదు. స్టాఫ్ట్‌వేర్ విడిభాగాలు, మిషనరీ కూడా దిగుమతి చేసుకోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొంత ఎక్కువ ధర చెల్లించి హై సెక్యూరిటీ హోలోగ్రామ్ 2డీ బార్‌కోడ్ లేబుల్స్ వ్యవస్థను అమల్లోకి తెచ్చింది. సాంకేతికతను ప్రోత్సహించడం కోసం అద్దె లేకుండా ప్రింటింగ్ కంపెనీకి ఎక్సైజ్ అకాడ మీలో మూడేండ్ల కాల పరిమితితో మూడువేల చద రపు అడుగుల స్థలాన్ని కేటాయించింది. ఇందుకు ప్రతిఫలంగా లీజు కంపెనీ అకాడమీలో ఒక భవ నాన్ని నిర్మించి ఇవ్వాలని, గడువు ముగిసిన తరు వాత ప్రింటింగ్ బేసిక్ మిషన్లను ఎక్సైజ్ శాఖకు అప్పగించి వెళ్లాలనే ఒప్పందం చేసుకున్నారు. కానీ, ఇప్పుడు అతిచౌక ధరకే నాణ్యమైన హెడానిక్ పాత్ ఫైండర్ సాఫ్ట్‌వేర్‌తోపాటు ఒక్క బటన్ క్లిక్‌తో రోజుకు కోటి లేబుల్స్‌ను ఉత్పత్తి చేయగల మిషన్లు అందుబాటులోకి వచ్చాయి. గరిష్ఠంగా ఐదు పైసల నుంచి ఏడు పైసల ఖర్చుతో హై సెక్యూరిటీ హోలో గ్రామ్ 2డీ బార్‌కోడ్ లేబుల్ తయారవుతు న్నది. ఈ పరిస్థితుల్లో పాత ధరలే చెల్లించ డంలో మతలబు ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతు న్నాయి. మరోవైపు కంపెనీ యాజమాన్యం గడువు తీరినప్పటికీ అకా డమీ స్థలాన్ని ఉచితంగా వాడుకుంటున్నది. కమర్షియల్ స్పేస్‌కు కనీసం చదరపు అడు గుకు తక్కువలో తక్కువ రూ.50 వేసుకున్నా.. మూడువేల అడుగులకు రూ.లక్షన్నర అద్దె చెల్లిం చాల్సి ఉంటుంది. కానీ ఇంకా రాయితీ మీదనే కొనసాగి స్తుండటం విమర్శ లకు తావిస్తున్నది.



దసరా కిక్కు 852 కోట్లు!

పండుగ ముందు భారీగా మద్యం విక్రయాలు

అమ్మకాల్లో గ్రేటర్ హైదరాబాద్ టాప్

గంటకు 25 వేల కేసుల చొప్పున అమ్మకం

హైదరాబాద్, అక్టోబర్11(నమస్తే తెలంగాణ): దసరా వచ్చిందయ్యా.. సరదా తెచ్చిందయ్యా.. అన్న పాట ఊపుమీదున్నారు మద్యంప్రియులు. పండుగకు ముందే యమ లాంగించేస్తున్నారు. మూడు రోజుల్లోనే కేసు లకు కేసులు సేల్ అయ్యాయి. నిరుడి కంటే ఈసారి అదనంగా అమ్మకాలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా బిజినెస్ అవర్లలో సగటున ప్రతి గంటకు 25 వేల కేసుల చొప్పున మద్యం (3 లక్షల ఫుల్ బాటిల్స్) అమ్ముడుపోయిందని ఎక్సైజ్ అధికారులే చెప్తున్నారు. శుక్ర వారం సాయంత్రానికి రూ.852 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరి గాయని, ఇది నిరుడి దసరా విక్రయాలతో పోలిస్తే రూ.100 కోట్ల అదన మని ఎక్సైజ్ అధికారి ఒకరు చెప్పారు. కేవలం ఏడు రోజుల వ్యవధిలో 8.5 లక్షల కేసుల లిక్కర్, 13 లక్షల కేసుల బీరు విక్రయాలు జరిగాయి. వాటి అమ్మకాల ద్వారా రూ.852 కోట్ల ఆదాయం సమకూరినట్టు టీఎస్‌బీసీఎల్ అధికా రులు లెక్కలు తేల్చారు. పండుగ రోజైన శనివారం ఇంకా విక్రయాలు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో 2,260 మద్యం దుకాణాలు, 1,171 బార్, రెస్టా రెంట్లు ఉన్నాయి. అనుబంధంగా చట్టవిరుద్ధమైన బెల్ట్ దుకాణాలు 80 వేల వరకు ఉండొచ్చని ఒక అంచనా. మద్యం అమ్మకాల్లో గ్రేటర్ హైదరాబాద్ టాప్‌లో ఉండగా కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో మాత్రం నిరుడితో పోలిస్తే సగటున 7 శాతం విక్రయాలు తగ్గినట్టు ఎక్సైజ్ నివేదికలు చెప్తున్నాయి.

రైతుకు ఏదీ భరోసా?

మొదటిపేజీ తరువాయి...

రైతుభరోసా కింద రూ.7,500 ఇవ్వాలి. ఈ లెక్కన రాష్ట్రంలో 1.53 కోట్ల ఎకరాలకు రూ.11,475 కోట్ల పెట్టుబడి సాయం పంపిణీ చేయాల్సి ఉంటుంది. దసరాకు పంపిణీ చేస్తారని ఊరించినా చివరికి ఉసూరుమని పించింది. దీంతో రైతుల్లో అసహనం నెలకొన్నది. ఇదే సొమ్మును రైతు రుణమాఫీకి జమ చేసి పెట్టుబడి సాయాన్ని విస్మరించిందని ఆగ్రహం వ్యక్త మవుతున్నది. కాంగ్రెస్ సర్కారు కనీసం రైతుభరోసా ఊసే ఎత్తడం లేదు. నిరుటి యాసంగికి డిసెంబర్, జనవరిలో ఇవ్వాల్సిన పెట్టుబడి సాయాన్ని పంటలు కొతకొచ్చే ఆగస్టులో పంపిణీ చేసింది. ఈ ఏడాది జూలైలో ఇవ్వా ల్సిన వానకాలం పెట్టుబడి సాయాన్ని అక్టోబర్ పూర్తవుతున్నా ఇవ్వనే లేదు. మరో నెల గడిస్తే ఈ ఏడాది యాసంగి రైతుభరోసా ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు వానకాలం సాయానికే దిక్కులేదు... ఇక యాసంగిపై ఆశలు పెట్టుకోవడం అత్యాశే అవుతుందనే చర్చ అన్నదాతల్లో జరుగుతున్నది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెండు సీజన్లలోనూ రైతు లకు రైతుభరోసా కోసం ఎదురుచూపులు తప్పడం లేదు.

రైతుభరోసా పైసలతో రుణమాఫీ చేసిందా?

వానకాలం సీజన్ రైతుభరోసా కింద రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వక పోవడంపై వివిధ చర్చలు జరుగుతున్నాయి. ఇటీవల ప్రభుత్వం అరకొరగా రుణమాఫీ చేసింది. ఈ రుణమాఫీకి రూ.18 వేల కోట్లు ఖర్చు చేసింది. రైతు భరోసాకు ఇవ్వాల్సిన నిధులతోనే రుణమాఫీ చేసిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే రైతుభరోసాను పక్కకు పెట్టిందనే చర్చ జరు గుతున్నది. కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం రైతుభరోసా కింద ఏటా ఎక రాకు రూ.15 వేల పెట్టుబడి సాయం ఇవ్వాల్సి ఉంటుంది. ఇటు పూర్తిస్థా యిలో రుణమాఫీ చేయకుండా, రైతు భరోసా ఇవ్వకుండా ప్రభుత్వం రైతు లను నిండా ముంచుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తూతూ మంత్రంగా మంత్రుల కమిటీ!

రైతులు, రైతుసంఘాల అభిప్రాయాలు సేకరించి రైతుభరోసా విధి విధానా లను రూపొందించేందుకని జూలై 2న ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఉన్నారు. ఈ కమిటీ రైతుల అభిప్రా యాలు సేకరించి 15 రోజుల్లో నివేదిక అందిస్తుందని, ఆ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో రైతుభరోసాపై చర్చ పెడతామని ప్రకటించారు. కమిటీ ఏర్పాటు చేసి ఇప్పటికే మూడు నెలలు గడిచింది. ఇప్పటివరకు మంత్రుల కమిటీ ఏమైందో, కమిటీ నివేదిక ఇచ్చిందో? లేదో? తెలియదు. 15 రోజుల్లో ఇస్తా రన్న నివేదిక అతీగతీ లేకుండా పోయింది. మళ్లీ కమిటీ పేరెత్తనే లేదు. రైతుభ రోసా గురించి ఆరా తీయడమే లేదు. రైతుభరోసా నుంచి రైతుల దృష్టిని మర ల్చేందుకు కమిటీలు, సమావేశాలు, అభిప్రాయాల సేకరణ పేరుతో కాలయా పన చేసిందన్న విమర్శలు ఆనాడే పెద్ద ఎత్తున వ్యక్తమయ్యాయి.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

MSME-TOOL ROOM, HYDERABAD
(CENTRAL INSTITUTE OF TOOL DESIGN)
(A Government of India Society, Ministry of MSME)
Balanagar 'X' Roads, Hyderabad-500037 (TS) INDIA.
WALK-IN-ADMISSION IN TO MASTER OF ENGINEERING (M.E.) COURSES-2024
IN COLLABORATION WITH
The University College of Engineering (Autonomous), a premier Institution of the Osmania University, Hyderabad (NAAC A+ Grade).

Sl. No.	Course Details	Eligibility for Admission	Age Limit	Duration of Study
1.	M.E. Tool Design (METD)	B.E. / B. Tech. in Mechanical/Production/ Mechatronics or equivalent. Minimum of 55% marks in the qualifying examination.	45 Years	2 Years (4 Semester)
2.	M. E. Mechatronics (MEM)	B.E. / B. Tech in Mechanical/ECE/EEE/ EIE/Mechatronics /Automobile / Aeronautical Engineering or equivalent. Minimum of 55% of marks in the qualifying examination.		

➢ Date : Tuesday, 15th October, 2024
➢ Registration Time : 09:30 a.m. to 10:30 a.m
➢ Mode of section : First cum first serve basis
Further details can be obtained from prospectus available on Institute website 'www.citdindia.org' under the link "M.E. Admissions-2024".
Contact Details: Admission Desk at Diploma Block, Phone No. 9502405170, 040-29561795, E-Mail:- training@citdindia.org
Website: www.citdindia.org
Sd/-
PRINCIPAL DIRECTOR

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439
మాల-మాదిగ స్పెషల్

వధువు కావలెను
★SC మాల:28 Yrs, 5'11", B.Tech., SWE, Bangalore, 16 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★SC మాల:27 Yrs, 5'11", B.Tech, MS, SWE, USA, 7 Lakhs P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★SC మాల:28 Yrs, 5'6", B.Tech, PG, CANADA, 90K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★SC మాల:27 Yrs, 5'8", B.Tech, Govt. Employ, Hyd, 2 Lakhs P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
★SC మాల:31 Yrs, 5'9", MBBS MD, DM, Doct. 1.20 Lakhs P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★SC మాదిగ:28 Yrs, 5'11", B.Tech SWE, Hyd, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
★SC మాదిగ:27 Yrs, 5'10", B.Tech, MS, USA, SWE, USA, 120K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★SC మాదిగ:25 Yrs, 5'8", B.Tech, SWE, Hyd, 40,000/- PM గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★SC మాదిగ: 30, 6 Ft, B.Tech (IIT), MBA,Asst. Manager, Govt. Employ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★SC మాల(2nd Match): 36 Yrs, 5'8", B.Tech, Central Govt. Employ, Hyd, 80,000/-PM గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

వరుడు కావలెను
★SC మాల:26 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 14 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★SC మాల:29 Yrs, 5'3", B.Tech., MS, USA, SWE, USA, 110K P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★SC మాల:28 Yrs, 5'5", M.Tech, Ph.D, South Africa గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★SC మాల:24 Yrs, 5'4", B.Tech, Govt. Employ, Hyd, 60,000/- PM గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
★SC మాల:27 Yrs, 5'4", MBBS MD, Doctor, Hyd, 70,000/-PM గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★SC మాదిగ:25 Yrs, 5'5", M.Tech, SWE,Hyd, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★SC మాదిగ:26 Yrs, 5'3", B.Tech., Sr. SWE, Bangalore, 22 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★SC మాదిగ:27 Yrs, 5'2", M.Pharmacy, Lecturer, 20,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
★SC మాదిగ:26 Yrs, 5'6", MBA, HR, Hyd, 30,000/- PM గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★SC మాల-(IInd Match): 31 Yrs, 5'2", Degree,Pvt. Employ, Hyd, 30,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

వధువు కావలెను
★కోమట్ల అమ్మాయి కావలెను: 1వ కోమట్ల అబ్బాయి 36 MSc., ప్రైవేట్ లెక్చరర్ 36=18+18 వేలు, ఆస్తి 1 కోటి, నల్లగొండ M9HB, మునుగోడ్ రోడ్, వీరయ్య:9121325068.

వరుడు కావలెను
★రెండో పెళ్ళి: 59y&58y&56y&55y&53y&52y&50y& 49y&47y&46y&44y&43y&41y&40y&38y&37y&35y&33y&31y&30y&28y&27y&25y&24y/"
"మా సేవ" (Since1998):PH/WA:9291503949.

4 లైన్ల ప్రకటనకు 500/- (+GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
98480 77857

అమూల్ పాలు
విజయదశమి శుభాకాంక్షలు
అమూల్ పాలని తాగుతోంది ఇండియా